# అనుకోని బాంబుల దాడి జరిగితే ఇలా వ్యవహరించండి

**రాజమహేంద్రవరం-నవభూమి :**భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్మిన వేళ దేశంలో యుద్ధ సమయంలో వివిధ ప్రాంతాల్లో బాంబుల దాడి జరిగితే ఎలా వ్యవహించాలనే దానిపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఎక్కడికక్కడ మాక్ డ్రిల్స్ నిర్వహించి ప్రజలను జాగృతం చేస్తున్నాయి. ఇందులో భాగంగా రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టు, రైల్వేస్టేషన్, బస్‌స్టాండ్, వై-జంక్షన్ తదితర ప్రాంతాల్లో అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, వైద్యఆరోగ్య శాఖల సమన్వయంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మార్టిన్ లూథర్ కింగ్ ఆధ్వర్యంలో అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, సిబ్బంది యుద్ధ సమయంలో ఎటువంటి సేవలు అందిస్తారో ప్రయోగాత్మకంగా వివరించారు. బాంబ్ దాడి జరిగినప్పుడు నేలపై కూర్చుని చెవులు, కళ్లు మూసుకుని కూర్చోవాలని, ఛాతిని నేలపై పెట్టకుండా మోచేతులపై బెండ్ అవ్వాలని, భవనాలు, ఇతర ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని ఎలా బయటకు తీసుకువెళ్లాలో ప్రదర్శించారు. అడ్డు వచ్చిన వాటిని కట్ చేసుకుని లోపలికి ప్రవేశించే విధంగా కటింగ్ మిషన్, దాడి జరిగిన చోట, అగ్నిప్రమాదం జరిగిన చోట విక్టిమ్ లోకేటెడ్ కెమెరాతో లోపలి వారిని గుర్తించే ప్రక్రియ కూడా ప్రదర్శించారు. అలాగే అపార్టుమెంట్లు, భవనాల్లో బాంబులు పెట్టినప్పుడు వాటిని



ఎలా డిస్పోజ్ చేయాలో, ప్రమాదాలను దాటుకుని ఎలా బయట పడాలో పోలీసులు ప్రదర్శించారు.

## భారత్ ఆర్మీకి అభినందనలు తెలిపిన ఏలూరు వాసులు



**దెందులూరు మే 9 నవభూమి :**ఏ ఎస్ ఆర్ స్టేడియంలో వాకర్ సభ్యులు జయహెూ భారత్ ఏలూరు స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గాం దాడికి బదులుగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా మన భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్ మాట్లాడుతూ మన దేశ సమగ్రతను దెబ్బతీయాలని శత్రుదేశం కుట్రలు పన్నుతున్న వేళ మనమందరం కలిసికట్టుగా మన దేశానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి ప్రారంభమైన ఆపరేషన్ సింధూర్ 2.0 కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.వాకర్ సభ్యులందరూ మన భారత సైన్యానికి అభినందనలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అక్బర్,వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగ విగ్నేశ్వర రావు,మహిళా వాకర్ అసోసియేషన్ అధ్యక్షురాలు మేరీ మాణిక్యం,జల్లా వీరభద్రరావు,జంపా సూర్యనారాయణ,మేడపల్లి ఏసుబాబు,సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ,జగదీష్ న్,ఎస్.కె సత్తార్,ఎస్.కె లాల్ సాహెబ్,నెరసు చిరంజీవి,గిరీష్,కూర్మా రావు,అధిక సంఖ్యలో మహిళా వాకర్ సభ్యులు,ఫుట్బాల్ క్రీడాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని భారత విజయాన్ని కాంక్షిస్తూ భారత్ మాతాకీ జై అనే నినాదాలు తో వాకర్ సభ్యులందరూ భారత సైన్యానికి అభినందనలు తెలిపారు.

## బాల్య వివాహాలపై కిషోర్ బాలికలకు అవగాహన కార్యక్రమం

### సూపర్వైజర్లు శ్రీదేవి, చిట్టెమ్మ, పద్మభూషణం



**దెందులూరు మే 9 నవభూమి :**18 సంవత్సరాల నిండకుండా బాలికలు బాలు వివాహాలు చేసుకుంటే అనేక సమస్యలు రావడంతో పాటు పిల్లల్లో ఎదుగుదల ఉండదని కాబట్టి తప్పనిసరిగా బాల్య వివాహాల నివారణకు తల్లిదండ్రులు పాత్ర కీలకమని దెందులూరు శ్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు శ్రీదేవి, చిట్టెమ్మ ,పద్మభూషణలు అన్నారు శుక్రవారం మండలంలోని మూడు సెక్టార్లలో కిషోర్ బాలికలకు బాల్యవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీతంపేట కోడ్ నెంబర్:165 అంగన్వాడీ కేంద్రం లో సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది, ఈ కార్యక్రమానికి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, ఆరోగ్య కార్యకర్తలు ఆశ అంగన్వాడి పలువుర సిబ్బంది కిషోరి బాలికలు పాల్గొన్నారు.

## అనంతపురం ప్రభుత్వాసుపత్రిని 1200 పడకలకు పెంచండి

### ముఖ్యమంత్రి చంద్రబాబుకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి

### ఛాయాపురం పర్యటనలో సీఎంని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి




**అనంతపురం మే 09 నవభూమి** :560పడకల సామర్థ్యంతో ఉన్న అనంతపురం సర్వజనాసుపత్రిని 12వందల పడకలకు పెంచాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి జిల్లాకు రాగా ఛాయాపురం హెలిప్యాడ్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి దగ్గుపాటి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా సర్వజనాసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం సర్వజనాసుపత్రి కేవలం 560పడకల సామర్థ్యం మాత్రమే ఉందన్నారు. అయితే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చే రోగుల సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ఇప్పటికే 2వేల నుంచి 2200మంది ఔట్ పేషెంట్లు, 11వందల పేషెంట్లు వస్తున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న బడ్జెట్ లో మందులు, సర్జికల్ పరికరాలు, ఆక్సిజన్ ఇతర వాటికే సరిపడటం లేదన్నారు. దీనికి తోడు 200పడకల సామర్థ్యం ఉన్న సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రుల నిర్వహణ భారం కూడా సర్వజనాసుపత్రిపై కూడా పడిందన్నారు. ఇటీవల ఆర్డీటీ ఆసుపత్రుల సేవలకు కూడా అంతరాయం ఏర్పడిందన్నారు. దీని వలన ప్రభుత్వాసుపత్రిపై అదనపు భారం పడుతోందన్నారు. రోగుల సంఖ్య భారీగా పెరిగిందన్నారు. అందుకే జిల్లా ఆసుపత్రిని 1200పడకలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా బడ్జెట్ కూడా మాత్రమే పెంచాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే జిల్లా ప్రభుత్వాసుపత్రిని 1200పడకలకు విస్తరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## ఆర్‌డిటి డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌ని కలిసిన రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

◆ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై ఆర్డీటీ కార్యాలయంలో ఆరా





**అనంత పురం మే 09 నవభూమి :**ఆర్ డి టి సంస్థకు విదేశీ నిధులు ఆగిపోయిన అంశం నేపథ్యంలో రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ ను కలిశారు. రాప్తాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన అనంతపురం నగరంలోని ఆర్డీటీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ మాంఛో ఫెర్రర్ ని కలిసి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఏ) రెన్యూవల్ కాకపోవడంపై చర్చించారు. గత 3 సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాలన్నింటినితెలుసుకున్నారు. ఆర్డీటీలో ఇప్పటి వరకు నిధులు లేని కారణంగా ఆగుతున్న సేవా కార్యక్రమాలు గురించి ఆరా తీశారు. ఆర్డీటీ సంస్థ జిల్లాకు ఒక వరం లాంటిందని పేదరిక నిర్మూలనకు ఐదు దశాబ్దాలుగా ట్రస్టు అలుపెరగకుండా సేవలు అంది స్తోందని గుర్తుచేశారు.ఎంతోమంది పేద విద్యార్థుల ఉన్నత చదువుకు పునాది వేసిన సంస్థగా దేశమంతా గుర్తింపు పొందిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. 1969 సంవత్సరంలో అనంతపురం జిల్లా కరువుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో సరైన వర్షాలు కురవక భూగర్భ జలాలు అడుగింటి సమయంలో అనంతపూర్ జిల్లాలో ఆర్డిటి సంస్థను ఏర్పాటుచేసి 1969లో ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటుచేసి కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అనంతపురం జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాలకు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అండగా నిలిచారన్నారు. జిల్లాలో లక్ష మందికి ఉచితంగా గృహాలు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో లక్షల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకొచ్చి రైతుల అభ్యున్నతి కోసం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కృషి చేశారన్నారు. జిల్లాలో బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణ్ దుర్గం మండల కేంద్రాల్లో ఆస్పత్రులను ఏర్పాటు చేసి పేద రోగులకు వైద్యం అందిస్తున్నారన్నారు. అలాగే పేద విద్యార్థుల కోసం జిల్లాలోని 63 మండలాల్లోని గ్రామాల్లో పాఠశాలలు నిర్మించడం జరిగిందన్నారు. అంద విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు అన్నారు. మూగ చెవుడు ఉన్నవారికి ప్రత్యేకంగా బుక్కరాయసముద్రంలో పాటశాలలను నిర్మించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లాను క్రికెట్ హబ్ గా మార్చడానికి మంచో ఫెర్రర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రంలో 32 ఎకరాల్లో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించి క్రికెట్, వాలీబాల్, టెన్నిస్, ఫుట్బాల్ , హాకీ ఇలా ఎన్నో క్రీడలు ఆడదానికి అవకాశం కల్పించారన్నారు. దేశంలోని ప్రముఖ క్రికెటర్లు, విదేశాల్లోని క్రికెటర్లు అనంతపురం జిల్లాకు వచ్చి క్రికెట్ ఆడడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెబుతున్న సమస్త ఏదైనా ఉందంటే అది ఆర్డిటి సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద రెడ్డి, బండి పవన్, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి





**దెందులూరు మే 9 నవభూమి :**"దెందులూరు నియోజకవర్గంలోని డెల్టా ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగును మరింతగా పెంచేలా, రైతుల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి అండగా నిలిచే కార్యక్రమంలో భాగంగా రైతులకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, పలు ఆహ్వాన పత్రికలను పుష్ప గుచ్చాలను అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గం లోని డెల్టా ప్రాంతాలు అయిన పెదవేగి, దెందులూరు మండలాలు లోని నాయుడు గూడెం సహా పలు గ్రామాల్లో ఆయిల్ పామ్ సాగుకు ఎంతో అనుకూలమైన అవకాశాలు ఉన్నాయి అని, రైతులు



కూడా ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారని, ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతుల ఆర్థిక అభివృద్ధి , సంక్షేమానికి మరింత అండగా నిలిచే కార్యక్రమంలో భాగంగా రైతులకు ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందించే సహకారాన్ని, మొక్కల అందుబాటు స్థితిని వివరిస్తూ రైతుల కోసం ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కొబ్బరి, నిమ్మ, ఆయిల్ పామ్ సహా ఉద్యానవన శాఖ పరిధిలోని రైతులకు పలు అంశాలపై గ్రామస్థాయిలో, మండల స్థాయిలో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు...

## పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో అమరుడైన జవాన్ మురళీనాయక్‌కు జోహార్లు

◆ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంతపురం మే09 నవభూమి:**పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్దంలో శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజవర్గం గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండా కు చెందిన 2022 లో అగ్నివీర్ జవాన్ గా చేరిన మురళీ నాయక్ శుక్రవారం దేశ రక్షణ లో వీర మరణం పొందడం తీవ్ర వేదనను కలిగించినట్లు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక యావత్ దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు.భారత్ ,పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో శుక్రవారం తెల్లవారుజామున జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో పాకిస్తాన్ తో జరిగిన యుద్దంలో మన వీర జవాన్ ఏపి రాష్ట్రానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు భారతీయులందరి తరపున ,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే సెల్యూట్ చేశారు. మృతి చెందిన సైనికుడి మురళీ తల్లిదండ్రులకు యావత్ భారత ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆ కుటుంబానికి ఏపి ప్రభుత్వం అండగా ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీర జవాన్ మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కూడా ఫోన్ ద్వారా మాట్లాడి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు.మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలియజేశారు.మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.భారతీయులు ప్రతి ఒక్కరు ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు క్రమంతప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి



**దెందులూరు మే 9 నవభూమి** ప్రతి గర్భిణీ స్త్రీ నెలకు ఒకసారి క్రమం తప్పకుండా వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య సమస్యలను పరీక్షించుకోవచ్చని అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం పవర్ పేట సందర్శించి అక్కడ గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ కార్యక్రమంప్రతి ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ప్రతినెల 9,10 తేదీల్లో జరుగుతుందని ప్రతి గర్భిణీ స్త్రీ నెలకు ఒకసారి వైద్యులు సలహాలు సూచనలు పొందాలని తద్వారా మాతృ శిశు మరణాలు తగ్గించుకోవచ్చని,గర్భములో బిడ్డ బరువు పెరగకపోయినా, గర్భిణీ స్త్రీ రక్తహీనతతో బాధపడుతున్న, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉచిత సలహాలు పొందవచ్చని ఇక్కడ ఉచితంగా మందులు మరియు రక్త పరీక్షలు ఉచితంగా అందజేస్తారని సూచించారు అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పౌష్టికాహారం తీసుకోవాలని పండ్లు, ఆకుకూరలు కూరగాయలు ప్రతిరోజు కోడిగుడ్డు తినాలని అంగన్వాడీ కేంద్రాల ఇచ్చే వేరుశనగ ఉండలు ఇతర ఆహార పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యకరమైన బిడ్డ పుడుతుందని సుఖ ప్రసవం జరుగుతుందని, తద్వారా మాతృ, శిశు మరణాలు తగ్గించుకోవచ్చని, అలాగే ప్రతి గర్భిస్త్రీ శారీరిక వ్యాయామం వైద్యుల సూచన మారక చేయాలని, మధ్యాహ్న సమయంలో తగు విశ్రాంతి తీసుకోవాలని గర్భిణీ స్త్రీ ప్రతినెల క్రమ తప్పకుండా బీపీ షుగర్ పరీక్షలు చేయించుకొవాలని వీలైనంతవరకు ప్రభుత్వాసుపత్రుల్లో కాన్పు చేయించుకోవాలని సూచించారు దాదాపుగా 20 మంది గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి డాక్టర్ గౌతమ్ వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచన సలహాలు అందించారు అనంతరం ఫ్రైడే డ్రై డే మేదర వీధిలో ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఝాన్సీ మలేరియా హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది గర్భి స్త్రీలు పాల్గొన్నారు.

## తెలుగు జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని ఫోన్‌లో ఓదార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అనంతపురం, మే 09 నవభూమి :**దేశ సేవలో ప్రాణాలర్పించిన పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం పుడగుండ్లతండా గ్రామానికి చెందిన మురళి నాయక్ మరణం పట్ల ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళి నాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరామ్ నాయక్‌లతో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడి తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. 25 ఏళ్ల చిన్న వయసులోనే మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన మురళి త్యాగాన్ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఆయన మృతుని కుటుంబానికి హామీ ఇచ్చారు. ధైర్యవంతుడైన కొడుకును కోల్పోయిన బాధను ఏ మాటలు తగ్గించలేవని అంగీకరిస్తూనే, ఈ క్లిష్ట సమయంలో తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు.

## అవినీతి భయంతోనే సమావేశాన్ని వాయిదా వేస్తున్న వైకాపా నేతలు: టీడీపీ ఎంపీటీసీ సుబ్రమణ్యం



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 8 :**పెద్దపంజాణిలో టీడీపీ ఎంపీటిసి,సర్పంచ్‌ల ఆరోపణ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి బయట పడుతుందనే భయంతోనే మండలం సర్వసభ్య సమావేశాన్ని జరగనీయకుండా కొంతమంది వైసీపీ నాయకులు వాయిదా వేస్తూ అభివృద్ధిని ఆటంక పరుస్తున్నారని పెద్దపంజాణి మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. ఆ మేరకు లింగాపూరం సర్పంచ్ రుద్ర మూర్తి నాయుడు, వీరప్పల్లి సర్పంచ్ భర్త వెంకటప్ప మరియు వీరప్పల్లి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం, సమావేశం వాయిదా వేయడాన్ని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం తమ అసహనం వ్యక్తం చేశారు.పెద్దపంజాణి మండలంలో సర్వసభ్య సమావేశము గత రెండు రోజులు పాటు వాయిదా పడింది. దీనికి ముఖ్యమైన కారణం గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు చేసిన అవినీతి బయటపడుతుందనే ఉద్దేశంతో నేడు ఎంపీటీసీలను సర్పంచులను నాయకులు మభ్యపెడుతున్నారన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే సమావేశంలో చర్చించాలే గానీ ఇలా వాయిదాలు వేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమాలు ఓర్వలేక ఇలాంటి సమావేశాలు వాయిదా వేయడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో కొంతమంది నాయకులు అధికారుల అండతో వీరప్పల్లి పంచాయతీ సుద్ద గుండ్లపల్లి రెవెన్యూ నందు జడ్పిటిసి సభ్యురాలు సుష్మ కీర్తి గారికి సర్వేనెంబర్ 159/4 విస్తీర్ణము: రెండు ఎకరాల 72 సెంట్లు అనువంశికమని రికార్డుల్లో ఉందని, అయితే జడ్పిటిసి సభ్యురాలు ఎక్కడ పుట్టారు, వారి పూర్వీకులు వీరప్పల్లి పంచాయతీలో ఎవరో చెప్పాలని డిమాండ్ చేసారు.ఇలా గత ప్రభుత్వంలో అవినీతికి రాజ్యమేలి వారి బాగోతం బయటపడుతుందనే భయంతో ఈరోజు సాధారణ సర్వసభ్య సమావేశాలు వాయిదా వేయడం సరికాదన్నారు.అంతేకాకుండా గత ప్రభుత్వంలో ఎంపీటీసీ సభ్యులకు కనీసం గౌరవ వేతనాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉండి అభివృద్ధి ని పట్టించుకొన్న పాపాన పోలేదని ఈ రోజు జరుగుతున్న అభివృద్ధిపై, వారి అవినీతిని బయటపెడతామనే ముఖ్య ఉద్దేశంతో ఈ సమావేశాల వాయిదాకు ముఖ్య కారణమన్నారు.

## పిడుగు పడి మహిళ మృతి



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 8 :**పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని ముత్తుకూరు గ్రామపంచాయతీ నెర్నిపల్లి గ్రామానికి చెందిన అర్చన (28)సం అనే మహిళ గురువారం రోజు పిడుగు పాటుకు మరణించింది స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన నాగభూషణం భార్య పొలంలో పశువుల మేత కొస్తుండగా వర్షం రావడం కారణం గా సమీపం లోని చెట్టుకిందకు వెళ్ళింది ఈ నేపథ్యం లో పిడుగు పడి అక్కడికి అక్కడే మరణించడం జరిగిడి మృతురాలుకు 2 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు

## టికెట్ల లెక్కలపై విజిలెన్స్

**విశాఖపట్నం-నవభూమి :**సింహాచలం చందనోత్సవం జరిగి వారం రోజులు దాటిన తరువాత కూడా దేవస్థానం అధికారులు చేసిన తప్పిదాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఉత్సవంలో ఏడుగురు భక్తులు మరణించిన నేపథ్యంలో ప్రభుత్వం ఇక్కడ జరిగిన వ్యవహారాలపై అన్ని కోణాల్లోను వివరాలు సేకరిస్తోంది. అందులో ప్రధానంగా టికెట్ల ముద్రణ, పంపిణీ, విక్రయాల వ్యవహారం చాలా వివాదాస్పదమైంది.ఉత్సవం బుధవారం జరుగుతుందనగా మంగళవారం రాత్రి వరకూ ఎవరికీ టికెట్లు ఇవ్వలేదు. ఆ రోజు రాత్రి 11.30 గంటల వరకూ టిక్కెట్లు ముద్రిస్తూనే ఉన్నారు. పంచుతూనే ఉన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేల మనుషులు కూడా ఈఓ కార్యాలయం ముందు పడిగాపులు కాశారు. ఎప్పుడూ ఇలా జరగలేదని ఈసారి దేవదాయ శాఖ కమిషనర్, ఇన్‌చార్జి ఈఓ వారికి నచ్చినట్టు వ్యవహరించారని వారు విజయవాడలో ఫిర్యాదు చేశారు. దాంతో టికెట్ల లెక్కలపై విజిలెన్స్‌తో పాటు ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం సేకరిస్తున్నారు.వైసీపీ కార్యకర్తకు అన్ని టిక్కెట్లా..?దాతలకు కూడా ఈసారి టికెట్లు సరిగా ఇవ్వలేదు. సింహాచలంలో ఉండే వైసీపీ కార్యకర్త కశిరెడ్డి కాశీకి మాత్రం ఈఓ కార్యాలయం రెండు స్లాట్ల ద్వారా వేయి రూపాయల టికెట్లు 63 మంజూరుచేసినట్టు అధికారుల దృష్టికి వెళ్లింది. అధికార పార్టీ ఎమ్మెల్యేలకే అన్ని టికెట్లు ఇవ్వనప్పుడు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తకు ఎలా ఇచ్చారని ఆరా తీస్తున్నారు. ఇలా పెద్ద సంఖ్యలో టికెట్లు తీసుకున్న వారి వివరాలు కూడా పరిశీలిస్తున్నారు.వెహికల్ పాస్‌లు అమ్ముకున్నారు.అంతకు ముందు ఏడాది ఘాట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ అయిపోయి భక్తులు కాలినడకన రాకపోకలు సాగించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కొండపైకి పరిమితంగా అంటే కేవలం 150 వాహనాలను మాత్రమే అనుమతిస్తామని పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఆ విధంగానే ఎవరికీ వెహికల్ పాస్‌లు ఇవ్వలేదు. అయితే దేవస్థానం అధికారులు మాత్రం కొండపై సేవలు అందించే సంస్థలు ఉన్నాయని, వారు ప్రసాదాలు, మజ్జిగ వంటివి పంపిణీ చేస్తాయని వాటికి పాస్‌లు అవసరమని 400 తీసుకున్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దిపీట



మండపేట-నవభూమి :మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దిపీట వేస్తున్నదని మండపేట ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ద్వార పూడి సచివాలయం1 పరిధిలో గురువారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళ కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వేగుళ్ల ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు స్వయంశక్తిపై నిలబడేందుకు కుట్టుశిక్షణ దోహదపడుతుంద న్నారు. మూడునెలలపాటు శిక్షణ అనంతరం వారికి ఉచితంగా కుట్టుమిషన్ ఇస్తామన్నారు. అనంతరం ఎంపీపీ ఉండమట్ల వాసు, ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జి.వెంకటరమణ, జెడ్.మేడపాడు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, తాపేశ్వరం సర్పంచ్ వాసంశెట్టి రాజేశ్వరి, టీడీపీ మండల అధ్యక్షుడు యరగతపు బాబ్జి, మాజీ ఎంఎసీ చైర్మన్ రమేష్‌రాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ, జనసేన నాయకులు చింతా దొరబాబు, కె.మురళీకృష్ణ, గోణం పుల్లయ్య, సలాది బాలసుబ్రహ్మణ్యం, ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనువాస్, ద్వారపూడి, జెడ్.మేడపాడు పంచాయతీ కార్యదర్శులు ఆకులు వీవీ రమణ, వీ.ఆమర్‌నాథ్‌చౌదరి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ జాబితా సరిచూసుకోండి:సర్పంచ్ రమేష్ బాబు

**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 10 :**పెద్దపంజాణి మండలంలోని కొగిలేరు పంచాయతీ లో ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ జాబితా రైతులు సచివాలయంలో సరిచూసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. గ్రామపంచాయతీ రెవిన్యూ పరిధిలో రైతులకు సంబంధించిన సుమారు 1100 ఖాతాలు వుండగా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి అర్హులైన 773 మంది రైతుల ఖాతాలు, వారి వివరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాబితాలో పేర్లు నమోదైన రైతులు 1బీ, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ను సచివాలయంలో ఇన్చార్జి అగ్రికల్చర్ అసిస్టెంట్ గురునాథ్ దగ్గర అందజేసి పరిశీలన ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. 773 మంది రైతులకు సంబంధించి పరిశీలన ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత రైతులు ఈకేవైసీ కూడా చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కౌలు రైతులు దరఖాస్తు చేసుకోండి కోగిలేరు గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో ఉన్న కౌలు రైతులు వీఆర్వో వద్ద దరఖాస్తు చేసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ గురునాథ్ తెలిపారు. కౌలు రైతులు భూమి యజమాని పాసుబుక్కు, 1 బీ, యజమాని ఆధార్ కార్డు, కౌలు రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్లను అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెద్దపంజాణి మండల పిఎసిఎస్ సీఈఓగా రామరాజు



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 10 :**పెద్దపంజాణి మండల సహకార సంఘం సీఈవోగా రామరాజు శుక్రవారం పదవి పద్ధతులు చేపట్టారు.ఇక్కడ సీఈఓ గా పనిచేసిన చంద్రశేఖర్ రామసముద్రం మండల సీఈవోగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సహకార సంఘం సీఈఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన రామరాజు మాట్లాడుతూ నేను గతంలో రామసముద్రం మండల సీఈవోగా పనిచేస్తూ బదిలీపై మండలానికి వచ్చానని,సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘం సభ్యులు,రైతులు సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ వై.రమేష్,సీనియర్ ఇన్స్పెక్టర్ ఈ. రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



**కర్లపాలెం, మే 9(నవభూమి) :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఫౌండేషన్ ప్రెసిడెంట్ మరియు గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా తెలిపారు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఇందిరానగర్‌లో నిన్న ఒక నిరుపేద మహిళకు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాషా మాట్లాడుతూ, పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు అందించడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి (ఆర్మీ రిటైర్డ్), షేక్ ఇబ్రహీం, షేక్ బహదూర్ బాషా, షేక్ సుభాని, షేక్ ఈసా తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందించారు.

## మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి:ఎంపిడిఓ కె.అప్పారావు



**మాడుగుల మే 9 నవభూమి :**మాడుగుల : మండలంలోని మైనార్టీ వర్గానికి చెందిన క్రిస్టియన్లు ముస్లింలు సిక్కులు బౌద్ధులు జైన్ పార్సికులు ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కే అప్పారావు శుక్రవారం తెలిపారు. దరఖాస్తుదారులు ఈ నెల 25 లోపు తమ దరఖాస్తులను ఏ.పీ.ఓ.బి.ఎం.ఎం.ఎస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .మండలానికి సంబంధించి మూడు యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. మండలం లో అర్హులైన వారు ఈనెల 25 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కందుకూరు ఖబ్రస్తాన్ శుభ్రం..మున్సిపాలిటీకి అభినందించిన ఎమ్మెల్యే :

**కందుకూరు, మే 9 (నవభూమి )** కందుకూరు కోటకట్ట ప్రాంతంలోని ముస్లిం ఖబ్రస్తాన్ (స్మశానం)లో దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, శుభ్రం చేయడానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు చొరవ చూపారు. ఖబ్రస్తాన్ కమిటీ విజ్ఞప్తి మేరకు, కందుకూరు మున్సిపాలిటీ సహకారంతో ఈ శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు.ఖబ్రస్తాన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ఈ ఖబ్రస్తాన్ లో పిచ్చి మొక్కలు దట్టంగా పెరగడం వల్ల చాలా ఇబ్బందిగా ఉండేది. ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మున్సిపాలిటీ వారి సహాయంతో శుభ్రం చేయించారు. దీనికి మా కమిటీ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ శుభ్రపరిచే కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు. ఖబ్రస్తాన్ పరిశుభ్రతను కాపాడటానికి మున్సిపాలిటీ మరియు స్థానిక ప్రజలు కలిసి పనిచేయడం పట్ల ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు హర్షం వ్యక్తం చేశారు.



# కొంతమంది కులాన్ని అడ్డుపెట్టుకుని పంచాయతీ కార్యదర్శులను, అధికారులను బెదిరిస్తున్నారు..వారిపై చర్యలు తీసుకోండి

◆ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన దళిత సంఘం నాయకులు



**దెందులూరు మే 9 నవభూమి :**కొంతమంది కులాన్ని అడ్డుపెట్టుకుని అన్యాయంగా ఎస్సీ ఎస్టీ కేసులంటూ ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏర్పర్చిన రాజ్యాంగానికి , పంచాయతీ వ్యవస్థకు మచ్చ వచ్చేలా తూట్లు పొడుస్తూ అన్యాయంగా కొంతమంది పై ఎస్సీ ఎస్టీ కేసులు పెడుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు ఏలూరు జిల్లా కలెక్టర్కు వెట్రి సెల్వి కు ఫిర్యాదు చేశారు. ఉంగుటూరు నియోజకవర్గం లోని భీమడోలు మండలం భీమడోలు గ్రామపంచాయతీ నెహ్రూ నగర్ కు చెందిన కొత్తపల్లి చంద్రమౌళి అనేవారు కులాన్ని అడ్డుపెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు, అధికారులు బెదిరించడం భయభ్రాంతులకు గురి చేయడం మహిళా ఉద్యోగులను అసభ్యకరమైన మాటలతో ఇబ్బంది పెడుతూ దుర్భాషలాడుతూ ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి అక్రమంగా వసుళ్ల పాల్పడుతున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్టిఐ అంటూ డబ్బులు అడుగుతున్నారని ఇవ్వకపోతే మీరు పెద్ద ఎత్తున పంచాయతీలో అవినీతి చేశారంటూ ప్రచారం చేస్తున్నారని కేవలం కులాన్ని అడ్డం పెట్టుకుని పంచాయతీ కార్యదర్శులను సక్రమంగా విధులు నిర్వహించకుండా తీవ్రంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. భీమడోలు లో జాతర సందర్భంగా భీమడోలు పంచాయతీ కార్యదర్శి గా ఉన్న పంచాయతీ కార్యదర్శి తనుజా మా ఊరి ఆడపడుచుల 24 గంటలు గ్రామంలో అందుబాటులో ఉండి పారిశుద్ధ్య పరిరక్షణకు జాతర విజయవంతం అయ్యేందుకు చెత్తాచెదారాలు తొలగింపులను ముఖ్య పాత్ర పోషించి ప్రజలందరితో శభాష్ అనిపించుకున్నారు. భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా పై ఇలాంటి అవినీతి ఆరోపణలు చేయడం చాలా సిగ్గుచేటు అని అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలు అనుగుణంగా తమ యొక్క ప్రాథమిక విధులకు భంగం కలిగిస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని జిల్లా అధికారులు వెంటనే ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఏ పంచాయతీలో పనిచేసిన నిబద్ధతతో నిజాయితీతో బాధ్యతగా పారిశుద్ధ్య పర్యవేక్షణకు అందర్నీ సమన్వయం చేసుకొని పనిచేస్తున్న భీమడోలు పంచాయతీ కార్యదర్శి తనుజా పై అవినీతి ఆరోపణలు చేస్తూ పంచాయతీ స్థలంలో డ్రైనేజీ పై పాహారి గోడను కట్టి ఆక్రమించినందుకు విధుల్లో భాగంగా ఆక్రమణలు తొలగించినందుకు పంచాయతీ కార్యదర్శి తనూజాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు,పైడమాల యుగంధర్, గోగులమూడి రవికుమార్, టి శాంతిభూషణం తదితరులు జిల్లా కలెక్టర్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# జర్నలిస్ట్ ధనుంజయ రెడ్డి ఇంటిలో పోలీసుల సోదాలపై నిరసన




**అద్దంకి, మే 9 (నవభూమి)** సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసంలో పోలీసులు ఎటువంటి ముందస్తు నోటీసులు, సమాచారం లేకుండా సోదాలు చేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తూ, పోలీసులు వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. ముందస్తు సమాచారం లేకుండా సోదాలు చేయడం సరికాదని, ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే సభ్యులు అడుసుమల్లి, శ్రీనివాసరావు, రావుట్ల శ్రీనివాసరావు, నరిశెట్టి నాగేశ్వరరావు, మహమ్మద్ వలి, ధూళిపాళ్ల శివ, విజయ్, సర్దార్ ఖాన్, ఎలానాటి శ్రీనివాసరావు, కొమ్మలపాటి ప్రవీణ్, అనిల్, జనమాల హరితో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 33 మందికి రూ. 34.77 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

◆ రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి ◆ పంచాయతీరాజ్ రోడ్ల కోసం రూ 24 కోట్లతో అంచనాలు

◆ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అద్దంకి, మే 9 (నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలోని 33 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కింద మంజూరైన రూ. 34.77 లక్షల విలువైన చెక్కులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం చిలకలూరిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.గుండె, క్యాన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా సకాలంలో నిధులు విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి తక్షణ వైద్యం కోసం ఎల్ఓసీలు మంజూరు చేసి వారి ప్రాణాలు కాపాడుతున్నామని ఆయన అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో పాలుపంచుకునే మానవీయ ప్రభుత్వమని గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.అనంతరం, మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి





నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. పనుల పురోగతి, నాణ్యతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డంపర్ చక్రాల వాహనాల రాకపోకల వల్ల రోడ్లు త్వరగా దెబ్బతింటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో స్థానిక ప్రజలు కూడా బాధ్యత తీసుకుని డంపర్ వాహనాల రాకపోకలను నియంత్రించాలని కోరారు. తమ ప్రాంత రోడ్లు బాగుండాలంటే డంపర్ వాహనాలను రోడ్లపైకి అనుమతించకుండా స్థానికులు, అధికారులు కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతేకాకుండా, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణాల కోసం సుమారు రూ. 24 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధుల కోసం సంబంధిత శాఖకు పంపినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన జిల్లా ప్రజలకు భరోసానిచ్చింది

### హంద్రీనీవా జలాలు త్వరలో అన్ని ప్రాంతాలకు అందుతాయి

### సీఎం చంద్రబాబు పర్యటనపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన



**అనంతపురం మే 09 నవభూమి :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన జిల్లా ప్రజలకు ఎంతో భరోసానిచ్చిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఉరవకొండ నియోజకవర్గం ఛాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులకు ముఖ్యమంత్రి వచ్చిన నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పనులు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం ఆ తర్వాత హంద్రీనీవా విషయంలో జిల్లా రైతాంగానికి ఒక భరోసానిచ్చారన్నారు. త్వరలోనే హంద్రీనీవా జలాలు అన్ని ప్రాంతాలకు అందుతాయన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం నుంచి గోదావరి జలాలను మరింత ఎక్కువగా తీసుకునేందుకు బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయాలని ఒక గొప్ప ఆలోచన చేశారన్నారు. వచ్చే నాలుగేళ్లలో ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తారన్న నమ్మకం ఉందన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తే రాయలసీమ ప్రాంతానికి ఇక సాగు, తాగునీటికి కొరత ఉండదన్నారు. అలాగే పేదరిక నిర్మూలన కోసం పీ4 తీసుకొచ్చారని ఇది కచ్చితంగా ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. అంతే కాకుండా జిల్లాకు అనేక వరాలు ఇచ్చారని ఇది ఎన్నో ప్రాంతాలకు ఉపయోగపడుతుందన్నారు. సూపర్ సిక్స్ లో కీలకంగా అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవా పథకాలు త్వరలోనే ఇస్తామని చెప్పడం ప్రజల్లో సంతోషాన్ని నింపిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# మార్గదర్శకులకు అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి





**బాపట్ల - నవభూమి :** బంగారు కుటుంబాలను పేదరికం నుండి బయటకు తెచ్చేలా మార్గదర్శకులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 అమలు మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకము అమలు తీరుపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశం మందిరంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు.నిరుపేదలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి మార్గదర్శకుల ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో పేద కుటుంబాలు అభివృద్ధి చెందుటయే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. పి4 లో మార్గదర్శకులను రిజిస్ట్రేషన్ చేయు విధానము గురించి ముఖ్య ప్రణాళిక అధికారి పి పి టి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో మండలంలో సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లో యువతకు నైపుణ్య అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శకులకు ఆ కుటుంబాలకు ఎలా సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారులు దత్తత తీసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ఈ బంగారు కుటుంబాలకు గవర్నమెంట్ కల్పించే సదుపాయాల గురించి వివరించి ఆ సదుపాయాలు వారు అందుకునే విధంగా సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు,మండల అధికారులు వారి పరిధిలోని మార్గదర్శకులను ఎన్నుకోవాలన్నారు. ఆ గ్రామాల్లో పుట్టి పెరిగి అభివృద్ధి చెందిన వ్యక్తులను తెలుసుకొని, ఫోన్ నెంబర్లు, వివరములతో నిరంతరం ఫోన్లో అందుబాటులో ఉంటూ పి4 విధానం గురించి వారికి అవగాహన కల్పించి వారిని మార్గదర్శినిగా చేర్చడానికి ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలన్నారు. వారు మార్గదర్శకులు అగుటకు సుముఖత తెలిపిన ఎడల వారిని పి4లో రిజిస్ట్రేషన్ చేయుటకు పంచాయతీ సెక్రటరీలు సహకరించాలని ఆయన అన్నారు. మార్గదర్శకులు ఎంచుకున్న కుటుంబాలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారి వివరములు వాట్సాప్ ద్వారా వారికి తెలియజేయాలన్నారు. బంగారు కుటుంబాల స్థితిగతుల గురించి మార్గదర్శకులకు తెలియజేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన ఎంపీడీవోలను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. దిగువ మరియు మధ్య తరగతి నివాస వినియోగదారుల ప్రయోజనం కోసం ఈ పథకమును 13 ఫిబ్రవరి 2024 న భారత ప్రధాని ప్రవేశ పెట్టారని ఆయన తెలిపారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 75 వేల 021 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకము కింద సోలార్ సిస్టం ఏర్పాటు పై ఏపీ సీపీడీసీఎల్ ఎస్ ఇ పి పి టి ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలో ఈ పథకం కింద 70 వేల మందిని రిజిస్ట్రేషన్ చేయించడమైనదని అన్నారు. వీరిలో 57 వేల కుటుంబాలు ఎస్సీ, ఎస్టీ కి చెందిన వాని, మిగిలిన 13 వేల కుటుంబాలు ఇతరులని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1126 గృహాలకు సోలార్ సిస్టంలను ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. వీరిలో ఇప్పటి వరకు 821 మందికి సబ్సిడీ కూడా వారి ఖాతాకి జమ చేయడమైనదని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఉచితంగానే ఈ సోలార్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు అందిస్తున్నాయని అన్నారు. సోలార్ సిస్టం ద్వారా తయారైన విద్యుత్ ఇంటి అవసరాలకు పోను మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇందుకుగాను ప్రభుత్వం నగదు చెల్లింపు జేస్తుందని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కొక్క నియోజకవర్గానికి 10 వేలు చొప్పున సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించారని ఆయన తెలిపారు. డిసెంబర్ 25 నాటికి ఒక్కో మండలానికి 1500 సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని ఆయన తెలిపారు. జూన్ 4వ తేదీ నాటికి ఒక్కొక్క మండలంలో 100, ఒక్కో మున్సిపాలిటీలో 500 చొప్పున సోలార్ సిస్టం ఏర్పాట్లకు లక్ష్యాలను నిర్దేశించడమైనదని, ఈ లక్ష్యాలను అధిగమించుటకు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చొరవ తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామమును మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దడానికి ఆ గ్రామాల ఎంపికలో ప్రజాప్రతినిధుల సహకారం పొందాలని ఆయన ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ను ఆదేశించారు. ఆ గ్రామంలో అన్ని కుటుంబాలకు సోలార్ సిస్టంను ఏర్పాటు చేసినట్లయితే ఈ పథకం కింద కోటి రూపాయలు ఆ గ్రామం కు అందజేయబడతాయని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు లక్ష్యంగా పెట్టుకొని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సోలార్ సిస్టం వలన కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన తెలిపారు. విద్యుత్ లేకుండా ఏ దేశం అభివృద్ధి చెందదని, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఈనాడు అనేక విధానాలు అవలంబిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు సూర్య ఘర్ ద్వారా సౌర విద్యుత్తును అమలులోనికి తీసుకురావడం జరిగిందని, దీని ద్వారా విద్యుత్ వినియోగించుకోవడమే కాకుండా ప్రభుత్వానికి అమ్మే అవకాశం కూడా ఉందని ఆయన తెలిపారు. గ్రామాలలో స్వయం సహాయక బృంద సభ్యులకు సోలార్ సిస్టం పై అవగాహన కల్పించి వారిని రిజిస్ట్రేషన్ చేయించిన ఎడల లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ బృందాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను ఆయన ఆదేశించారు. 2027 సంవత్సరం నాటికి జిల్లాలో అన్ని కుటుంబాలకు సూర్య ఘర్ పథకం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, డ్వామా పిడి విజయలక్ష్మి, , ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ ఆంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల, చీరాల, రేపల్లె, డి ఎల్ డి ఓలు విజయలక్ష్మి, పద్మావతి,పద్మ, మున్సిపల్ కమిషనర్లు, అన్నీ మండల ఎంపీడీవోలు, ఎలక్ట్రిసిటీ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ 'వసతి గృహ దినోత్సవం' వేడుకలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల వ్యవసాయ కళాశాల 80వ 'వసతి గృహ దినోత్సవం' శుక్రవారం న కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వి.కె.వి ప్రసాద్ , డైరెక్టర్, వి.హెచ్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ %ల% డైరెక్టర్, ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూల్ , విశిష్ట అతిథిగా డాక్టర్ జి. కరుణాసాగర్ , డీన్ ఆఫ్ స్టూడెంట్ ఎఫైర్స్, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హాజరయ్యారు. కళాశాల అసోసియేట్ డీన్ పి. ప్రసూన రాణి స్వాగత ఉపన్యాసంలో బాపట్ల కళాశాల విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వి. కె .వి. ప్రసాద్ ప్రసంగిస్తూ విద్యార్థులు వ్యవసాయ , అనుబంధ పరిశ్రమలలో వ్యాపార అవకాశాలను వినియోగించుకుని నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ జి.కరుణాసాగర్ ప్రసంగిస్తూ హాస్టల్ జీవితం విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఒక గొప్ప వేదికగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ వేడుకలో భాగంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన లక్కీ డిప్ కార్యక్రమం అందరినీ అలరించింది. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు సృజనాత్మకతకి ఈ వేడుక ఒక





గొప్ప వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమం బోధన , బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు హాస్టల్స్ వార్డెన్లు పాల్గొన్నారు.

# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

◆ పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం ◆ ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్ 1లో 1,98,000 ఎకరాలకు, ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు ◆ గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం-కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు



**అనంతపురం బ్యూరో మే 9: నవభూమి :**జూలై 10న హంద్రీనీవా సుజల ప్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్ల హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల ప్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పాలి 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు.చెప్పిన గంటలోనే జీవో ఇచ్చాలి నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం . నీటి వనరుల కోసం హంద్రీనీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా ... అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.మీలో ఆనందానికి హంద్రీనీవానే కారణం 2014-19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజాక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రీనీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రీనీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది.ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్-1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం



1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్-2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం-బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్ధకమవుతుంది.దేశాన్ని రక్షించే సమర్థ నాయకుడు మోదీ దేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. మనదేశం టెర్రరిజానికి వ్యతిరేకం. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డలు, పిల్లల ముందు మగవారిని కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారు . తీవ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదని ప్రధాని మోదీ చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టులను హతం చేసింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి కానీ సమస్యలు సృష్టించడం సరికాదు.రాష్ట్రమంతటా సంక్షేమ ఫలాలు రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం.



16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఆడబిడ్డల జోలికొస్తే నేరస్థుల పనిపడతాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తాం. గుంతల రోడ్లు గత పాలకుల ఎలా పాలించారో చెప్పాయి. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రాష్ట్రమంతటా గుంటలు పూడ్చాం.ఉరవకొండలో అభివృద్ధి పరుగులుఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం.



జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం. పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం అభివృద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. ఎన్టీఆర్, మోదీ, అంబేద్కర్, కలామ్, గాంధీజీ లాంటి వారు కూడా ఒకప్పుడు సామాన్యులే. అంబేద్కర్ కు బరోడా రాజు అండగా నిలబడ్డారు. ఆయనిచ్చిన 12 డాలర్ల డబ్బుతో లండన్ లో లా చేశాడు. రాజ్యాంగం రచించాడు. కలామ్ దేశమే గర్వించదగ్గర లీడర్ గా ఎదిగారు. . ఆయనకు ఒక అయ్యంగార్ అన్ని విషయాల్లో అండగా నిలబడ్డారు.. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం. ఆగస్టు 15 నాటికి 20 లక్షల కుటుంబాల బాధ్యత తీసుకునే మార్గదర్శులను రెడీ చేస్తాం. ఒక మనిషగా సాటి మనిషికి సాయం చేయాలి. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు.బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, మా ఆయనకు ఉపాధి కల్పించమని సీఎం గారిని కోరుతున్నాను.సీఎం చంద్రబాబు:లి పార్వతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇల్లు కట్టిస్తాం. ఆమె నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలి.అనంతయ్య, మార్గదర్శి రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి నేను చేరాను. 20 ఏళ్లుగా నేను సేవా కార్యక్రమాల్లో ఉన్నాను. వందలాది కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారుచేశాను. అలాంటి వారిలో ఒకరు ప్రస్తుత అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్. పార్వతి కుటుంబానికి అన్ని విధాలా సాయం చేస్తాం. ఆమె భర్తకు మా కపెంనీలో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం ఇస్తాం. పిల్లలు ఎంతవరకూ చదువుకున్నా ఆ ఖర్చులు భరిస్తాం.రామకృష్ణ, మార్గదర్శి ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 1500 మంది విద్యార్థులతో ప్రాజెక్టు చేస్తున్నాం. చాయాపురంలో 15 కుటుంబాలను నేను దత్తత తీసుకుంటాను.

## సాయిబాబా ఉత్సవాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని

# ముఖ్యమంత్రి కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

◆ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి పల్లె , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ◆ నియోజవర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ◆ ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



**అనంత పురం. మే 09 నవ భూమి :**పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయంతోత్సవాల సందర్భంగా అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురం పంచాయతీలో హంద్రీనీవా సుజల ప్రవంతి పనుల పరిశీలన, కాలువ వెడల్పు ప్రారంభోత్సవ కార్యక్రమానికి శుక్రవారం సత్యసాయి విమానాశ్రయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి శాలువాతో సన్మానించారు .ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పుట్టపర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సిఎం కు వినతి పత్రాన్ని సమర్పించారు. సత్యసాయి 100వ జయంతోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సుమారు రూ. 120 కోట్లు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తుల కోసం అమ్మడు మండలం మమదాబాద్ క్రాస్ నుంచి బాలసముద్రం సి జి ప్రాజెక్ట్ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతినిందని వీటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇది రాష్ట్ర ప్రధాన రహదారి అని ఈ రహదారి నిర్మాణం పూర్తి అవుతే ఇటు చెన్నై తిరుపతి అన్నమయ్య జిల్లా కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం చెన్నరాయ స్వామి గుడి ప్రాజెక్టు పర్యాటకులు తోపాటు కియా కార్ల పరిశ్రమ కు, సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు ఇది ప్రధాన మార్గం కాబట్టి ఈ రహదారికి నిధులు కేటాయించి ఆదుకోవాలని కోరారు.అదేవిధంగా 2018లో టిడిపి ప్రభుత్వ హాయంలో కొత్త చెరువు మండల కేంద్రంలో రూ 2 కోట్లతో మంజూరైన ఇండోర్ స్టేడియం అర్థాంతరంగా ఆగిపోయిందని వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలోని ఎస్టీ కాలనీల్లోని 81 పనులకు సుమారు రూ.5.కోట్ల 50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సిఎం ను కోరారు. అంతే కాకుండా నియోజకవర్గంలోని ఎస్సీ కాలనీలో 135 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.8 కోట్ల 10 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.నియోజకవర్గంలో చాలా చోట్ల రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని వాటి మరమంతుల కోసం 14 కోట్ల 30 లక్షలు నిధులు కేటాయించాలని విన్నవించారు.నియోజకవర్గంలోని ఓడి చెరువు ఆమడగూరు నల్లమడ మండలాలకు శాశ్వతంగా త్రాగునీరు అందించేందుకు గత టిడిపి



ప్రభుత్వంలో 2018 19 లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చెరువుతో ఎన్టీఆర్ సుజల ప్రవంతి పథకం ద్వారా మూడు త్రాగునీటి పథకాలకు సంబంధించి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా విన్నవించారు. ఎన్టీఆర్ సుజల ప్రవంతి పథకం ద్వారా నల్లమాడ మండలానికి రూ.2కోట్ల 70 లక్షలు,ఓడి చెరువు మండలానికి రూ.4కోట్ల 45 లక్షలు ,ఆమడ గూరు మండలానికి రూ.3కోట్ల 50 లక్షలు త్రాగునీటి పథకానికి పూజలు కేటాయించాలని కోరారు. అమడ గూరు మండలం తుమ్మల సింగిల్ రోడ్డును డబుల్ రోడ్ గా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రత్యేకంగా కోరారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శికి ఎమ్మెల్యే అందించిన ప్రత్యేక వినతి పత్రాన్ని అందజేశారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల-నవభూమి :**బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులకు అవార్డులు, జ్ఞాపికలను స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం అందజేశారు. అనంతరం విద్యార్థులకు శాలువాలు కప్పి ఆయన సత్కరించారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విశేషంగా ప్రతిభ కనబరిచారని కలెక్టర్ అభినందించారు. తొమ్మిది వసతి గృహాలు, పాఠశాలల్లోని 19 మంది విద్యార్థినీ, విద్యార్థులు 500 నుండి 589 మార్కుల వరకు సాధించడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని అధిగమించేలా పట్టుదలతో కష్టపడి చదవాలన్నారు. మీ భవిష్యత్తుకు మీరే బాటలు వేసుకోవాలంటూ వారిలో స్ఫూర్తినింపారు. కార్యక్రమంలో భాగంగా రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులను కలెక్టర్ ప్రశంసించారు. విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దారని, ఇదే తరహాలో ప్రతి ఏటా ర్యాంకులు సాధించేలా కృషి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సహాయ బీసీ సంక్షేమ అధికారులు రాజేష్ దాసు, అరుణమ్మ, శారద రాణి, హెచ్ డబ్ల్యు ఓలు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానాచార్యులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ప్రణాళికతో ముందుకు వెళ్ళండి

◆ నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికే ఉపాధ్యాయుల లక్ష్యం
◆ దెందులూరు జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ

**దెందులూరు మే 9 నవభూమి :**పదో తరగతి మరియు ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ నిర్వహించే శిక్షణా తరగతులలో పాల్గొని వారందరూ ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అన్నారు. శుక్రవారందెందులూరు మండలం దెందులూరు శ్రీమతి గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాల నందు పదవ తరగతిలో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు ప్రత్యేక



తరగతులు నిర్వహిస్తున్నారు .ఈ యొక్క తరగతి విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు.ఏలూరు జిల్లా డీఈఓ ఎం వెంకట లక్ష్మమ్మ ప్రతి తరగతి గదిని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తున్నారు ఈ యొక్క సప్లమెంటరీ పరీక్షల్లో అందరూ పాస్ అవ్వాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ప్రతి ఒక్కరు కూడా ఈ ఒక్క ప్రత్యేక తరగతులకు హాజరయ్యి అందరూ కూడా పాస్ అవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు అలాగే ఈ యొక్క ప్రత్యేక తరగతులకు రానటువంటి విద్యార్థుల్ని పాఠశాలకు ప్రత్యేక తరగతులు వచ్చేటట్లుగా కృషి చేయాలని ఉపాధ్యాయులను సూచించారు, అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మాట్లాడి ఇంటిదగ్గర ఏ టైం వరకు చదువుతున్నారు పాఠశాలకి ఎప్పుడు వస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారు అని అడిగి



తెలుసుకోవడం జరిగినది, జరగబోయే సఫర్మెంటరీ పరీక్షల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులు అందరూ కూడా పాస్ అయి పై తరగతులకు వెళ్లాలని ఆకాంక్షించారు, దెందులూరు హైస్కూల్లో ప్రత్యేక తరగతులు జరుగుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మల్లికార్జున్ రావు గారు అలాగే పిజి ఉపాధ్యాయులు లోవరాజు , శ్రీనివాసరావు , భాస్కర ప్రసాద్ . జయ శ్రీ ఉపాధ్యాయులు, గ్రంథ పాలకులు గుళ్లపూడి వెంకటేశ్వరరావు, రికార్డు సహాయకులు జి వెంకట్ విద్యార్థులతల్లిదండ్రులు. విద్యార్థులు పాల్గొన్నారు,

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు

**మాడుగుల మే 9 నవభూమి :**మండలం కేంద్రం చీడికాడ ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు.ఈ ప్రజా దర్బార్



కార్యక్రమం లో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియోజక వర్గం లోని ప్రతి మండలం లో ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్లు ఆయన అన్నారు.ప్రతి గ్రామం లో మౌలిక సదుపాయాల కల్పన కు దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in


# పోలీసులు విస్తృత తనిఖీలు




అనకాపల్లి -నవభూమి :భారత్, పాక్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొనడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తయమ్యారు. జమ్ము, కశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల పర్యాటకుపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలతో భారతదేశం 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీంతో గురువారం రాత్రి డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ తుహిన్‌సిన్హా నాయకత్వంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. రాత్రి తొమ్మిది గంటల నుంచి అనకాపల్లి రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పద వ్యక్తుల గురించి ఆరా తీశారు. లాడ్జిలు, హోటళ్లల్లో బసచేసిన వారి వివరాలను సేకరించారు. జాతీయ రహదారిపై డీఎస్పీ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే.. తక్షణమే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్పీ తుహిన్‌సిన్హా జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వాహనాల తనిఖీల్లో డీఎస్పీతోపాటు పట్టణ సీఐ టీవీ విజయ్‌కుమార్, ఎస్ఐ డి.ఈశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.పాయకరావుపేటలో..జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాయకరావుపేట పోలీసులు గురువారం రాత్రి విస్తృత తనిఖీలు చేపట్టారు. సీఐ అప్పన్న ఆధ్వర్యంలో ఎస్ఐ పురుషోత్తం, సిబ్బంది కలిసి పట్టణంలోని లాడ్జిలు, హోటళ్లలో సోదాలు నిర్వహించారు. వీటిల్లో బసచేసిన వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

# ఛాయాపురం హెలీప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం







**అనంత పురం బ్యూరో మే 09 నవభూమి** :అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం ఛాయా పురం గ్రామంలో హంద్రీనీవా సుజల ప్రవంతి ( హెచ్ఎన్ఎస్ఎస్) కాలువ వెడల్పు పనులను పరిశీలించే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఛాయాపురం హెలీప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం 1 గంటలకు ఛాయాపురం హెలీప్యాడ్ కు చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి..రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్,అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్,జయరామ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు,గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, తాడిపత్రి ఎమ్మెల్యే అశ్మిత్ రెడ్డి,తాడిపత్రి మున్సిపల్ ఛైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ పూల నాగరాజు, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

# ఆపరేషన్ సింధూరనకు అద్దంకి పట్టణ ప్రజలు సంఘీభావం






**అద్దంకి, మే 9 (నవభూమి)** :జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులు సృష్టించిన నరమేధానికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సింధూర'కు అద్దంకి పట్టణ ప్రజలు సంఘీభావం తెలిపారు. నందమూరి కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కళాపరిషత్ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు చాగంటి శేషారెడ్డి మాట్లాడుతూ, ఉగ్రవాదుల దుశ్చర్యలకు సైన్యం తగిన సమాధానం ఇస్తోందని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యలతో రెచ్చిపోతే దాని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఆపరేషన్ సింధూర భారత శక్తిని చాటుతుందని ఆయన అన్నారు.మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ, ఏప్రిల్ 22న పహల్గాంలో యాత్రికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల దుశ్చర్యలకు ఆపరేషన్ సింధూర సరైన గుణపాఠం చెబుతుందని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత్‌ను రెచ్చగొడితే పాకిస్థాన్ తన ఉనికిని కోల్పోతుందని, 140 కోట్ల మంది భారతీయులు ఏకమైతే పాకిస్థాన్ నామరూపాలు లేకుండా పోతుందని హెచ్చరించారు. ఉగ్రవాదానికి ఇది చివరి రోజు అని ఆయన అన్నారు.యుద్ధంలో అమరుడైన కర్నూలు సైనికుడు మురళి నాయక్‌కు సభలో పాల్గొన్నవారు మౌనం పాటించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ ఖాసీం సాహెబ్, షేక్ మహబూబ్, దివాకర్ దత్త, కావూరి రఘుచందు, పెంద్యాల రామాంజనేయులు, మల్లాది శ్రీనివాసరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, పరిటాల భారత్, పరిటాల పవన్, శ్రీను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం దాటికి ఇంటి పైకప్పుకూలి ఇద్దరు బాలికకు తీవ్ర గాయాలు





**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 10** :చిత్తూరు జిల్లా.. పెద్దపంజాణి మండలం చిన్నేపల్లి గ్రామంలో గురువారం భారీగా కురిసిన గాలి వానకి అఫరోజ్ ఇంటి పైకప్పు కూలి పాడడంతో ఇంట్లో ఉన్న తన ఇద్దరు కూతుర్లకు తీవ్రంగా గాయాలయ్యాయి. పెద్ద అమ్మాయి రీహానకి తల మీద బలమైన గాయం తగిలింది మరొక అమ్మాయి సోఫియా భాను కాళ్ళ మీద బలమైన గాయం తగలడంతో వెంటనే వాళ్లకి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వాళ్ల పరిస్థితి విషమం గా ఉండడంవల్ల డాక్టర్లు వాళ్లను మెరుగైన చికిత్స కొరకు చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

### కరువును అధిగమించే

# నమ్మకాన్ని కలిగించింది చంద్రబాబు


◆ జిల్లాపై రాష్ట్ర ముఖ్యమంత్రికి అపరిమితమైన ప్రేమ ◆ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్



**అనంతపురం, మే 09 : నవభూమి** :కరువును అధిగమించే నమ్మకాన్ని కలిగించింది చంద్రబాబునాయుడుని రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం ఛాయాపురంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఛాయాపురం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జల వనరుల శాఖ సెక్రెటరీ సాయిప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, బంగారు కుటుంబాల లబ్ధిదారులు, మార్గదర్శకులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత 20, 30 సంవత్సరాల నుంచి మీలో ఒకడిగా మీవాడిగా మీ అన్నగా మీ తమ్ముడిగా మీ కొడుకుగా భావిస్తూ నన్ను ఆశీర్వదించినటువంటి మీ అందరికీ కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నానన్నారు. మండుటెండలో 70 ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువలోకి దిగి వెడల్పు పనులను పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఒక పక్క వార్తలు చూస్తూ ఉన్నాం.. భారత్ – పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, ఘర్షణలు మొదలై ఒకటి, రెండు రోజులు అయిందని, యుద్ధంలో అత్యద్భుతంగా నడిపిస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి సెల్యూట్ చేద్దామని, బోలో భారత్ మాతాకీ జై.. బోలో భారత్ మాతాకీ బోలో జై.. అని ప్రజలతో కలిసి నినాదించారు. యుద్ధంలో సత్తా చాటుతున్నటువంటి సైనిక బలగాలకు ధన్యవాదాలు తెలిపారు. భారత ప్రధాని రెండు రోజులు వార్తలు చూస్తే ఒక విషయం ప్రధానంగా కనపడతా ఉందని, టెక్నాలజీలో ఇజ్రాయిల్ ప్రపంచంలో అమెరికా కన్నా ముందున్నదని, కానీ 30 సంవత్సరాల క్రితమే చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని గుర్తించి ఇజ్రాయిల్ డ్రిప్ టెక్నాలజీని రాష్ట్రంలో ప్రవేశపెట్టారన్నారు. రాయలసీమ తలరాతలు మారాలంటే, రైతు జీవితాల్లో వెలుగు నింపాలంటే నీళ్లు కావాలి, నీళ్లు ఉపయోగాన్ని మెరుగుపరచాలి అది ఒక డ్రిప్ ద్వారానే సాధ్యమని చెప్పి ఆరోజు కమిటీలో మమ్మల్ని కూడా పంపించి మొట్టమొదటిసారి భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ లో ఇజ్రాయిల్ డ్రిప్ టెక్నాలజీని పరిచయం చేసింది ఆయనేనని, 30 సంవత్సరాల ముందు చూపు కలిగినటువంటి వ్యక్తి చంద్రబాబే అన్నారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లలో ఒక్క ఎకరాకు కూడా డ్రిప్ ఇవ్వలేదని, గతంలో 800 కోట్ల రూపాయలతో మెగా డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేసిన పనులు చేపట్టలేదని, నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రస్తుతం భారతదేశంలో డ్రిప్పు వినియోగంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉన్నామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ని, అధికారులను అభినందిస్తున్నామన్నారు. అనంతపురం జిల్లాపై రాష్ట్ర ముఖ్యమంత్రికి అపరిమితమైన ప్రేమ ఉందని, గొల్లపల్లి రిజర్వాయర్ ని నిర్మించి, కియా పరిశ్రమని తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన పుట్టినరోజు సందర్భంగా గొల్లపల్లి రిజర్వాయర్ కు శంకుస్థాపన చేశారని, మళ్లీ సంవత్సరంలో పుట్టినరోజునాడు హెచ్ఎన్ఎస్ఎస్ పనులకు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. 2014- 19లో హెచ్ఎన్ఎస్ఎస్ పనులకు పనులను 35 శాతం పూర్తి చేయడం జరిగిందని, ఎన్నికలకు ముందు ఉరవకొండలో జగన్మోహన్ రెడ్డి జలదీక్ష పెట్టి ఎన్నికల్లో గెలిస్తే హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పి ఐదేళ్లయిన గంపమన్ను కూడా తీయలేదని, పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లోనే తిరిగి హెచ్ఎన్ఎస్ఎస్ వెడల్పు పనులను చేపట్టిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవ రాక ముందు ఉన్న భూమి విలువ 5 లక్షలు ఉంటే ప్రస్తుతం 25 లక్షల ధరపలుకుతుందన్నారు. కౌలు కూడా 60,000 ఇస్తున్నారని, ఇది జిల్లా రైతుల తలరాతను మార్చిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ పనులు, హెచ్ఎల్సి లైనింగ్, బిటిపి కాలువ, కియా పరిశ్రమ ఏర్పాటు చంద్రబాబు వల్లనే సాధ్యమైందన్నారు. అలా అన్నం పెట్టే వాడే దేవుడిగా చంద్రబాబు నిలిచారన్నారు. కరువును అధిగమించే నమ్మకాన్ని కలిగించింది చంద్రబాబు ఇచ్చిన నీటి వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. పోలవరం – బనకచర్ల ద్వారా నీటిని తీసుకువచ్చి హెచ్ఎన్ఎస్ఎస్ కు నీటిని ఇవ్వనున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, కూటమి సర్కారు డబుల్ ఇంజన్ సర్కారుగా ముందుకెళ్తోందన్నారు.గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ హెచ్ఎన్ఎస్ఎస్, లిఫ్ట్ ఇరిగేషన్ ను ఆలోచనను చేయగా దానిని ఆచరణలో తీసుకొచ్చింది చంద్రబాబు అన్నారు. ఆ తర్వాత వైయస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముందుకు తీసుకెళ్లారన్నారు. అనంతరం ఆరు పంపులను ఏర్పాటు చేసింది, దానిని 12 పంపులకు పని చేసేలా చేసేది తమ ప్రభుత్వమే అన్నారు.లిగతంలో నిలిచిపోయిన 33, 34, 36 ప్యాకేజీలను హెచ్ఎన్ఎస్ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తయ్యాక వాటిని కూడా పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. 40,000 ఎకరాలకు ఉపయోగపడే ఆగిపోయిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించాలని కోరారు. ఉరవకొండకు టెక్స్టైల్ పార్క్ ను మంజూరు చేయాలని కోరారు. ఆగిపోయిన ఆమిద్యాల, కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను చేపట్టాలని, రామసాగరం బ్రిడ్జిని మంజూరు చేయాలని కోరారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపేలా పనిచేస్తున్న, చాయపురం గ్రామానికి విచ్చేసి, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను పరిశీలించి, ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మోడల్ స్కూల్‌గా విఆర్‌సి పాఠశాలను తీర్చిదిద్దుతున్నాం

◆ జూన్ 12నాటికి వెయ్యి మంది పేద విద్యార్థులతో విఆర్ స్కూల్ సిద్ధం ◆ విఆర్ కళాశాల పునః ప్రారంభంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం ◆ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు,మే 9,(నవభూమి)**::నెల్లూరు నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను పి-4 విధానంలో భాగంగా దత్తత తీసుకుని, ఆ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం మంత్రి నారాయణ వి ఆర్ సి పాఠశాల పునర్నిర్మాణపనులను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల నిరుపేద కుటుంబాలను పి-4 విధానంలో బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం,స్ఫూర్తితో నెల్లూరు నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో బంగారు వ్యాపారులు, కార్పొరేట్ సంస్థలు,ఇతర ఉన్నత వర్గాల సహకారంతో ఒక్కొక్క ఉన్నత కుటుంబం ఒక్కొక్క నిరుపేద కుటుంబానికి తోడ్పాటు అందించి, ఆ కుటుంబం సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు.తను కూడా కొన్ని కుటుంబాలను పి4 విధానంలో దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించారు.రాష్ట్రంలో ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రథమ స్థానంలో ఉన్న 10 శాతం కుటుంబాలు అట్టడుగున ఉన్న 20శాతం కుటుంబాల అభివృద్ధికి చేయూత ఇవ్వడమే పి-4 ప్రధాన ఉద్దేశంగా మంత్రి వివరించారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వి ఆర్ స్కూల్ ను పునః ప్రారంభిస్తున్నామన్నారు.ఈ ఏడాది జూన్ 12 నుంచి అన్ని వసతులు సమకూర్చి పాఠశాలను ప్రారంభిస్తామని, తొలి విడతగా నర్సరీ నుంచి 9వ తరగతి వరకు, వచ్చే ఏడాది పదో తరగతి, ఆపై ఇంటర్ వరకు తరగతులు పెంచుకుంటూపోతామని చెప్పారు.నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్టాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం విఆర్సి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని అనాథలు, పేదలు, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి జూన్ 12 పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో 1000 మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు,భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద వదిలిపెడతామన్నారు. విఆర్సి సమీపంలో దగ్గరగా ఉన్న విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా సైకిళ్లు కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఆ విధంగా వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు.అవసరమైతే 5000 వరకు కూడా విద్యార్థులు చేరేలా అవకాశం కల్పిస్తామన్నారు.విద్యార్థుల ఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటి పాత శిధిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు.కాలువ కట్టల మీద ఉండే అనాథలు,నిరుపేదలు,బీడీ కార్మికులు, ఇళ్లల్లో పని చేసుకునే వారి పిల్లలను సుమారు 750 మందిని గుర్తించామని, వీరందరికీ కూడా ఈ కళాశాలలో ప్రవేశాలు కల్పించి నిరుపేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తామన్నారు. ఇంకా నిరుపేదల కుటుంబాలు పిల్లలను గుర్తిస్తున్నారని, ఆ కుటుంబాల వివరాలు కూడా పూర్తిగా సేకరిస్తున్నామని మంత్రి చెప్పారు.ఈనెల 20వ తేదీలోగా అన్ని వివరాలు సేకరించి నిరుపేద బిడ్డలకు వి ఆర్ స్కూల్లో అడ్మిషన్స్ కల్పిస్తామని, పి-4 విధానంలో ఆ కుటుంబాలను దత్తత తీసుకొని వారికి చేయూతనిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కిషోరీ వికాసం అవగాహన సదస్సు కార్యక్రమం



**పెద్దపంజాణి నవ భూమి న్యూస్ మే 10** :పెద్దపంజాణి మండలం రాయల్ పేట 1 రాయల్ పేట అంగన్వాడి కేంద్రం ముందు కిషోర్ వికాస కార్యక్రమంలో బాల్య వివాహం వల్ల కలిగే దుష్పలితాలు గురించి ఏఎన్ఎం సుగుణమ్మ వివరించారు.బాల్య వివాహాలు జరగకూడదని బాల్య వివాహాలు చేస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలు గురించి వివరించడం జరిగింది పిల్లలు మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందాలని పౌష్టికాహారం తగు మాత్రంలో తీసుకోవాలని వివరించారు అదేవిధంగా కిషోరి బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత లైంగిక విద్యపై అవగాహన కల్పించారు అదేవిధంగా ఆ సమయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి జిఎంఎస్కకే అధికారి స్పందన ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద ఏఎన్ఎం సుగుణ ఆశా వర్కర్ సుబ్బమ్మ అంగన్వాడి కార్యకర్త ఎన్ రెడ్డమ్మ పాల్గొన్నారు

# మర్రిపాడులో జోరుగా కొనసాగుతున్న సభ్యత్వ కార్డులు పంపిణీ

### 5 లక్షలు బీమా టీడీపీ కార్యకర్తలకి సభ్యత్వ కార్డులు పెద్ద వరం

### బూత్ ఇంచార్జ్ శాఖాపురం సురేష్



**మర్రిపాడు (నవభూమి )** :మండల కేంద్రమైన మర్రిపాడు లోని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు టీడీపీ మండల అధ్యక్షుడు అరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ సమక్షంలో పసుపు సైనికులకు టీడీపీ సభ్యత్వ కార్డులను బూత్ ఇంచార్జ్ శాఖాపురం సురేష్ సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100రూపాయలు చెల్లించి టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ సంక్షేమ విభాగం ద్వారా కార్యకర్తకు 5లక్షల రూపాయలు ప్రమాదభీమా సౌకర్యం కల్పించిన ఘనత మన టిడిపి పార్టీ అని గుర్తు చేశారు అలాగే కార్యకర్తల కుటుంబాలలోని విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం,కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులఉపాధికి సహకారం అందిస్తామన్నారు.పార్టీ ఎంప్లాయిమెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగాలు, కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్నెలూరి ఏడుకొండలు, చంద్రబాబు, సురేష్, రమేష్, మహేంద్ర, పొంగూరు ప్రసాద్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి చెరువును పరిశీలించి మునిసిపల్ కమిషనర్

### జి.రఘునాథరెడ్డి





**బాపట్ల-నవభూమి** :బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు ప్రాంతాల లో శుక్రవారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. జి.బి.సి రోడ్డు లోని పురపాలక సంఘ మంచినీటి చెరువును పరిశీలించి, అక్కడ ఉన్న సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. వేసవి కాలానికి సరిపడా నీటి నిల్వలు పూర్తి స్థాయిలో రిజర్వాయర్ లో నింపడం జరిగిందన్నారు. అనంతరం ఉమ్మారెడ్డి సరోజినీ దేవి కాలనీ లో చేస్తున్న ప్రత్యేక డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పరిశీలించారు.2 వ వార్డు రామకృష్ణా పురం చెరువు నందు చెరువు నీటిని మళ్ళించే విధానాన్ని పరిశీలించారు. త్వరితగతిన నీటి తొలగింపు పనులు పూర్తిచేయాలని ఆదేశించారు.3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ ప్రధాన డ్రైనేజీ లోపల పందుల సంచారం పై వచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పిలిపించి పందుల సంచారం డ్రైనేజీ లోపల లేని నిజంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సదరు పందుల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేయాలనీ ఆదేశించారు. అనంతరం సూర్యలంక నందు నిర్వహించిన సైక్లోన్ మాక్ డ్రిల్ నందు పాల్గొన్నారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ ఎస్. ఎస్.కృష్ణారెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసాద్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీమతి. సి.హెచ్ కరుణ , పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# మరో రెండేళ్లలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి

**రాజమహేంద్రవరం-నవభూమి** :మరో రెండేళ్లలో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి.అంటే 2027 మే నెలలో నిర్వ హించే అవకాశం ఉన్న గోదావరి పుష్క రాలకు దాదాపు రూ.3 వేల కోట్లతో ప్రాథ మికంగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. గత పుష్కరాలకు చంద్రబాబు సీఎంగా ఉన్నారు. ఆ పుష్కరాలకు సుమారు 5 కోట్ల మంది తరలివచ్చారు.ఇప్పుడు మళ్లీ సీఎంగా చం ద్ర బాబు ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం కూ టమిలో అంతర్భాగమై ఉంది.దీంతో గతం కంటే వైభ వంగా పుష్కరాల నిర్వహణకు కసరత్తు చేస్తు న్నారు. ఇప్పటికే ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్, విజయరామ రాజు లను పుష్కరాల ప్రత్యేక అధికారులుగా నియ మించారు. మరో వైపు అధికారులు ప్రాథమిక ప్రతిపాదనలను సిద్ధం చేశారు. రాజమహేం ద్రవరానికి రూ.2 వేల కోట్లతో పుష్క ర ప్రతి పాదనలు పంపించామని సిటీ ఎమ్మెల్యే ఆది రెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు.ఇక పుష్కర పను లు శ్రీకారమే తరు వాయిగా కనబడుతోంది.అంచనా రూ.3 వేల కోట్లు2015లో టీడీపీ ప్రభుత్వ హయాంలో పుష్కరాలు నిర్వహించారు. అప్పట్లో కేవలం రాజమహేంద్రవరంలోని ఘాట్ల అభివృద్ధి తదితర ఏర్పాట్లకు రూ.200 కోట్లు విడుదల చేశారు.

రాజమహేంద్రవరం కార్పొరేషన్, రెవెన్యూ, కొవ్వూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో చేపట్టా ల్సిన పనులపై ఇప్పటికే అధికారులు అంచనాలు రూపొందించారు. రాజమహేంద్రవరం కార్పొరేష న్‌కు ప్రత్యేకంగా, మిగతా శాఖలకు ఆయా రెవెన్యూ డివిజన్ల కింద నిధులు విడుదల చేయాలని ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. రెండు రెవెన్యూ డివిజన్లకు రూ.1400 కోట్లతో అంచనాలు రూపొందించగా.. మరోవైపు నగర పాలక సంస్థ ఇప్పటికే 1587.80 కోట్లతో ప్రతిపా దనలు సిద్ధం చేసింది.రాజమహేంద్రవరం డివిజన్‌లో దాదాపు 550 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం, మరమ్మతులు, విస్తరణ చేయడానికి రూ.400 కోట్లు అవసరత చూపిం చారు. కొవ్వూరు డివిజన్‌కు సంబంధించి రూ.250 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశా రు. ఘాట్లకు వెళ్లే రహదారులు, ప్రధాన, పా ర్కింగ్ ప్రాంతాలకు..ఇలా నాలుగు విభాగాలుగా రహదారుల అంచనాలను రూపొందించారు.